హైదరాబాద్ వార్త

ఔటర్ చుట్టూ విద్యుత్ కారిడార్

గ్రేటర్‌లో రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌లైన్ల ఏర్పాటుకు సన్నాహాలు

సిటీలో స్థిరంగా ఉన్నా..శివార్లలో పెరుగుదల

సబ్‌స్టేషన్ల నిర్మాణం కోసం స్థలాలను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త: నిరంతర విద్యుత్,తాగునీరు ప్రజారవాణా, భూలభ్యత వాతావరణం బాగుండటంతో విదేశీ సంస్థలు, బండాకంపెనీలు, రియల్టర్లు శివార్లలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. దీంతో శివారు ప్రాంతాల్లో విద్యుత్ దగధగలు వెలిగిపోతున్నాయి. దీంతో నగరంలో వినియోగం స్థిరంగా ఉన్నప్పటికీ శివారు ప్రాంతాల్లో కొత్త కనెక్షన్లతోపాటు లైన్ల విస్తరణ సగటు విద్యుత్‌డిమాండ్ అధికంగా ఉంటుంది. 2014కు ముందు గ్రేటర్‌లో సగటు విద్యుత్ వినియోగం 12,00యూనిట్లు ఉండగా, ప్రస్తుతం 2,126 యూనిట్లకు చేరింది. భవిష్యత్‌లో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. ఈమేరకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఇప్పటికే నగరానికి నాలుగు వైపులా నాలుగు 400 కేవీ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసింది. ఉత్తర దక్షిణ గ్రిడ్‌లతో వీటిని అనుసంధానించి భవిష్యత్‌లోనూ విద్యుత్ అంతరాయాలకు ఆస్కారం లేకుండా చేసింది. ప్రస్తుతం సిటీలో సర్కిళ్ల పరిధిలో కొత్త కనెక్షన్లు, విద్యుత్ వినియోగం వృద్ధి రేటు ఏటా 2నుంచి 3శాతం ఉండగా ..ఆదే శివారు సర్కిళ్లలో 12-15శాతంగా ఉంటుంది. రాబోయే రోజుల్లో ఔటర్ రింగ్‌రోడ్‌పై టౌన్‌షిప్‌లు, విల్లాలు రానుండటంతో ఆమేరకు విద్యుత్ డిమాండ్ కూడా పెరిగే అవకాశం ఉంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఆయాప్రాంతాల్లో ముందే విద్యుత్‌లైన్ల విస్తరణ, కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణంవంటి పనులు చేపడుతుంది.

శివార్లలో పెరుగుతున్న డిమాండ్.. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు ఇక్కడే స్థిరపడుతుండటంతో నగరీకరణ శరవేగంగా జరుగుతుంది. దీంతో వీటి అవసరాలను తీర్చేందుకు విద్యుత్ పంపిణీ సంస్థ ప్రణాళిక బద్దంగా విద్యుత్‌లైన్లు, కొత్తసబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తుంది. 2030 నాటి విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా చర్యలు తీసుకుంటుంది. సిటీతో పోలిస్తే శివారు ప్రాంతాల్లో భారీగా కొత్తకనెక్షన్లు పెరుగుతున్నాయి. కరెంట్ వినియోగం కూడా అక్కడే అధికంగా ఉంటుంది. గ్రేటర్‌లో ప్రస్తుతం రోజు సగటున విద్యుత్ వినియోగం 55 ఎంయూలు ఉండగా, కేవలం శివార్లలోనే 35 ఎంయూలు నమోదు అవుతుండటం విశేషం. కాగా గ్రేటర్ పరిధిలోని 9 సర్కిళ్లలో 56.36.444 కనెక్షన్లు ఉండగా వీటికి 400కేవీ సబ్‌స్టేషన్లు నాలుగు ఉండగా.. 220కేవీ సబ్‌స్టేషన్లు 22ఉన్నాయి. అలాగే 132 కేవీ సబ్‌స్టేషన్లు 36ఉండగా 33/11కేవీ సబ్‌స్టేషన్లు 480 ఉన్నాయి. అలాగే డిటిఆర్‌లు1,32,685 ఉన్నాయి.

కొత్తసెక్షన్ల ఏర్పాటుకు కసరత్తు : సిఎండీ రఘుమారెడ్డి.. పరిపాలన సౌలభ్యం, మెరుగైన సేవల కోసం గ్రేటర్‌పరిధిలో కొత్త సెక్షన్ల ఏ ర్పాటుకు కసరత్తు చేస్తున్నాం. సిబిడి బృందాలను అందుబాటులో ఉంచుతాం భవిష్యత్ అవసరాలు ముందే గురించి, ఆమేరకు లైన్ల విస్తరణ, కొత్తస బ్‌స్టేషన్లు నిర్మాణం వంటి పనులు చేపడుతున్నాం.ఈదురుగాలులు, ఇతర విపత్తులను తట్టుకునే విధంగా చర్యలు చేపడుతున్నాం. ఇప్పటికే సిటిలోని నాలుగు సర్కిళ్లను స్కాడా పరిధిలోకి తీసుకువచ్చాం. ఎక్కడ కరెంట్ పోయినా క్షణాల్లో తెసుకునే వెసులుబాటు ఉంది. దీన్ని మరిన్ని సెక్షన్లకు విస్తరింపజేస్తాం.

ఉస్మానియా ఆసుపత్రి
వార్డులోకి మత్తు పదార్థాలు
పట్టుకున్న సెక్యూరిటీ గార్డు సిబ్బంది

ఉస్మానియా ఆసుపత్రి వార్డులోకి మత్తుపదార్థాలను తీసుకువెళ్తున్న వారిని పట్టుకున్న సెక్యూర్టీగార్డు

అఫ్జల్‌గంజ్, డిసెంబం 21 ప్రభాతవార్త: అనారోగ్యంతో భాదపడుతున్న రోగి సహాయకులు వార్డులోకి మత్తుపదార్థాలను తీసుకువెళ్తున్న వారి బ్యాగులు, సంచులను తనిఖీ చేయగా మత్తుపదార్థాలు లభించాయి. ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.నాగేందర్ ఆదేశాల మేరకు ఉస్మానియా ఆసుపత్రి ఓపి,కులీకుత్‌బ్‌షా విభాగంలో చికిత్స పొందుతున్న రోగి సహాయకుల సంచులు,బ్యాగ్‌లను తనిఖీ చేయాలని సెక్యూరిటీ గార్డులను ఆదేశించారు. ప్రధానగేట్ల ద్వారా రోగులకు వద్ద వెళ్లే రోగి సహాయకుల బ్యాగులు,సంచులను సెక్యూర్టీగార్డులు తనిఖీ చేయగా మత్తుపదార్థాలైన కల్లు, విస్కి, గుట్కాలు దొరికాయి. దీంతో రోగి సహాయకులను ఆసుపత్రిలోకి ఇలాంటి మత్తుపదార్థాలను తీసుకువస్తే రోగి డిశ్చార్జ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతిరోజు ప్రధాన గేట్లవద్ద డ్యూటిలుచేసే సెక్యూర్టీగార్డులు కూడా అప్రమ త్తంగా ఉండాలని హెచ్చరించారు. పాన్, గుట్కాల ద్వారా ఆసుపత్రి పరిసరాలు, వార్డులు అపరిశుభ్రంగా మారుతున్నాయి.

మెట్టుగూడలో చంద్రబాబుకు
మంగళహారతులతో స్వాగతం పలికిన నేతలు

మెట్టుగూడ చౌరస్తాలో
మాజీ సీఎం చంద్రబాబునాయుడును గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

మెట్టుగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఖమ్మం టీడీపీ సభకు రోడ్డు మార్గం గుండా వెళ్లిన మాజీ సీఎం చంద్ర బాబు నాయు డుకు ఆ పార్టీ నేతలు ఘన స్వా గతం పలి కారు. నియోజక వర్గం ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలటో మెట్టుగూడ చౌరస్తాలో ఆగిన చంద్రబాబునాయుడుకు మహిళా నేతలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వల్లారపు శ్రీనివాస్ కుమార్, సీనియర్ నాయకులు ర్యాల మహెందర్‌యాదవ్ భారీ గజమాలతో చంద్రబాబు నాయు డును ఘనంగా సత్కరించారు. బాబు నేతలు, కార్యకర్తలతో ఉత్సాహంగా ఫోటోలు దిగి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వల్లా రపు శ్రీనివాస్ మాట్లాడుతూ నగరాభివృద్ధి టీడీపీ ఆధ్వర్యంలోనే జరిగిం దన్నారు. ఈ సభతో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండికోట విజయకుమార్, గరిగె ప్రవీణ్ కుమార్, జి.వి. కృష్ణ, తడక వినోద్‌కుమార్, కాత విజయ్‌కుమార్, చందర్ యుదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మద్యం షాపు తెరవవద్దని చేసిన వ్యాఖ్యలపై వేసిన
కేసును కొట్టివేసిన నాంపల్లి క్రిమినల్ కోర్టు

మాట్లాడుతున్న నేతలు

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు పరసర ప్రాంతాల్లో అక్రమంగా అక్రమంగా తెరుస్తున్న వైన్‌షాప్‌ను అడ్డుకున్నామని, ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టవద మాట్లాడినందుకు దాదాపు 10 సంవత్సరాల కింద వివిధ రాజకీయ పార్టీలపై పెట్టిన కేసును నాంపల్లి క్రిమినల్ కోర్టు ఎట్టకేలకు బుధవారం కొట్టివేసింది. అహ్లాదకరమైన పార్కు వాతావరణాన్ని కలుషితం చేయవద్దని, మద్యం షాపును తెరవవద్దని అన్నందుకు 11 మంది రాజకీయ పార్టీలకు చెందిన నేతలపై కేసును వేసిన విషయం తెలిసిందే. ఇందులో ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ డి.సుధాకర్, సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ బి.వెంకటస్వామిగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అంజియాదవ్, బబ్లూ, బిజెపి నేతలు కిరణ్, జైపాల్‌రెడ్డి, వెంకటయ్య, సిపిఎం నేత రాములు, రమేశ్, ఆప్ నేత రాకేశ్, సిపిఐ నేత సురేందర్ ఉన్నారు. ఈ కేసులో మాజీ కార్పొరేటర్ ఎం.ప్రభాకర్‌రెడ్డి పేరు కూడా ఉండడం, ఆయన మరణించడంతో మిగతా వారందరిపై ఉన్న అభియోగాలు విన్న న్యాయమూర్తి సరైన సాక్షాధారాలు వీరిపై లేనందున కొట్టివేస్తున్నట్లు తుదితీర్పు వెలువరిచారు. ఎవరైనా వ్యాపారాలు చేసుకోవచ్చు, కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రాంతాలలో ఇటువంటి మద్యం షాపులను ఏర్పాటు చేయడం అందరికి ఇబ్బందికరం, దానికి మేమంతా అడ్డుచెప్పడం జరిగిందని నేతలుపేర్కొన్నారు.

ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు
మెట్రోరైల్ నిర్మాణ పనులు చేపట్టాలి
ట్రేడర్స్ జెఏసి అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్ డిమాండ్

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాతబస్తీ అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందని ట్రేడర్స్‌జెఏసి అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్ ఆరోపించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు పాతబస్తీ అభివృద్ధి పర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంజిబిఎస్‌నుంచి మొదలుకుని ఫలక్‌నుమా వరకు మెట్రోరైల్ నిర్మాణం పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.వేలకోట్లతో రాయదుర్గం నుండి ఎయిర్‌పోర్టు వరకు మెట్రోపనులు ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్,ఎప్పటి నుంచో కోరుకుంటున్న పాతబస్తీ మీదుగా వెళ్లే మెట్రోరైల్ ప్రాజెక్టు పనులు ఎందుకు ప్రారభించడంలేదని ఆయన ప్రశ్నించారు. ఈవిషయమై అనేక సార్లు వినతిపత్రాలు దాఖాలు చేసినా, బుట్టదాఖాలు అవుతున్నాయే తప్ప మెట్రోరైల్ పనులు మాత్రం ప్రారంభం కావడం లేదని వాపోయారు. పాతబస్తీ మీదుగా వెళ్లాల్సిన మెట్రోరైల్ నిర్మాణం పనులు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం సంపన్నవర్గాలు ఉండే మార్గంలో మెట్రోరైల్ ప్రాజెక్టును నిర్మించేందుకు పనులకు శంఖుస్థాపనలు చేసినట్లు ఆయన విమర్శించారు.పాతబస్తీ ప్రజలు,చిరువ్యాపారులు వెంటనే మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ నుంచి పలక్‌నుమా వరకు మెట్రోరైల్ ప్రాజెక్టు ప నులు చేపట్టాలన్నారు. ప్రభుత్వం కూడా ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.పాతబస్తీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కెసిఆర్, మజ్లీస్‌పార్టీ అధినేతకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే మెట్రోరైల్ కారిడార్-2 నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ట్రేడర్స్‌జాయింట్ కమిటి ఆధ్వర్యంలో పాతబస్తీ ప్రజలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త: ప్రేమపేరుతో నమ్మించిమోసం చేసి లైంగిక దాడికి పాల్పడిన ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన సంఘటన నల్లకుంట పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. నల్లకుంట నివాసి రాహుల్ మోరియో అనే వ్యక్తి రామ్‌నగర్‌లో తాను గతంలో నివాసమున్న ప్రాంతంలో ఓ బాలికను ప్రేమపేరుతో నమ్మించాడు. ఇదే అదనుగా భావించిన రాహుల్ తన ఇంటికి తీసుకుని వచ్చి లైంగిక దాడికి పాల్పడ్డాడని, ఇదే విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు వివరించారు. ఎట్టకేలకు పోలీసులను సంప్రదించగా కేసును నమోదు చేసుకుని రాహుల్ మోరియాను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

మూసిలో దూకిన వ్యక్తిని
రక్షించిన 100 డయల్ సిబ్బంది

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: శివాజీ వంతెనపై నుంచి మూసినదిలో ఓ వ్యక్తి దూకిన సంఘటన బుధవారం అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మూసినదిలో ఓ వ్యక్తి దూకినట్లు 100డయల్ నుంచి అఫ్జల్‌గంజ్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పెట్రోల్ కారు పోలీసులు శ్రీనివాస్, బి.శివాని, వెంకట్‌సింగ్‌లు శివాజీ వంతెన మూసినది చేరుకున్నారు. ముందుగా అగ్నిమాపకదళానికి సమాచారం అందచేశారు. అగ్నిమాపకదళ సిబ్బందితో సహాయంతో తాడును మూసినదిలో వదిలి సురక్షితంగా రక్షించారు. మహబూబ్‌నగర్ ప్రాంతానికి మల్లేష్(45) గా పోలీసులకు వివరించారు.ఎట్టకేలకు ప్రాణాలను రక్షించిన పోలీసులను ప్రజలు అభినందించారు.

అదనపు కలెక్టర్ అకస్మిక తనిఖీ

ఘట్‌కేసర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య బుధవారం ఉదయం ఘట్‌కేసర్‌లో అకస్మిక తనిఖీ చేశారు. ఉదయం 6 గంటలకే ఘట్‌కేసర్ చేరుకున్న ఆయన కొండాపూర్ రోడ్డులో పారిశుద్య పనులను చూశారు.

ముక్కోటి ఏకాదశిమికి
ఏర్పాట్లు ప్రారంభించిన టిటిడి

సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:ముక్కోటి ఏకాదశిమిని పురస్కరించుకుని లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో జనవరి 2, 3 తేదీలలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చురుకుగా కోనసాగుతున్నాయి. ఈ మేరకు బుధవారం టిటిడి ఎఇఒ జగన్‌మోహనాచారి నేతృత్వంలో టిటిడి స్థానిక సలహా మండలి ఛైర్మన్ జి.వి.భాస్కరరావు, వైస్-ఛైర్మన్‌లు, దేవాలయం ఉద్యోగులు, సిబ్బందితో కలిసి చరి ంచారు. 2వ తేదీ తెల్లవారు ఝాము నుంచే భక్తులకు ఉత్తర ద్వారం నుంచి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి దర్శనంను భక్తులకు కల్పిస్తామని ఆయన తెలిపారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా క్యూలైన్‌లను ఏర్పాటు చేస్తున్నామని, అలాగే 3వ తేదీన కూడా భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు తీర్థప్రసాదాల వితరణ జరుగుతుందని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలి ఆయన విజ్ఞప్తి చేశారు.

366 రోజుల ఘంటసాల స్వరరాగ మహాయాగాన్ని
నిర్వహించిన ఘనత వంశీ రామరాజుకే దక్కుతుంది

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: కరోనా వృద్ధితి ఉన్న సమయంలో కూడా సామాజిక మాధ్యమ వవేదికగా 'స్వరరాగ మహాయాగం' కార్యక్రమాన్ని కళాబ్రహ్మ, శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు నిర్వహించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారని వక్తలు పేర్కొన్నారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సుజారమణ కల్చరల్ అకాడమి అధినేతలు సుజారమణ, పివి.రమణరావు ఆధ్వర్యంలో 366 రోజుల ఘంటసాల స్వరరాగ మహాయాగాన్ని ఘంటసాల శతజయంతిని పురస్కరించుకుని కళాబ్రహ్మ, శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు నిర్వహించి, ప్రపంచ దేశాలలో ఉన్న వేలాది ఘంటసాల అభిమానులను భాగస్వాములను చేసి, సింగపూర్‌లో శతాబ్ది ఉత్సవాలను నిర్వహించి ఘనకీర్తి సాధించినందుకు సత్కరించడం విశేషం.ఈ కార్యక్రమంలో భాగంగా సహజ గాయనీ సుజాత సమర్పణలో 'లలితప్రియ కమలం విరిసినది' పేరుతో తెలుగు, హిందీ గీతాలాపన కార్యక్రమం జరిగింది. విశిష్ట అతిథులుగా మేడిది సుబ్బయ్యట్రస్ట్ అధినేత ఎం.వి.రావు, కాంట్రాక్టర్ ఎల్‌పి.రావు, వ్యాపారవేత్త కె.యి.రాజు, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు పాల్గొని సత్కరించారు.

ప్రభుత్వ బాలిక
పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే

బాలికల సాహస విన్యాసం

అల్వాల్, డిసెంబరు 21 ప్రభాతవార్త: ఓల్డ్ అల్వాల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ డే బుధవారం ఘనంగా జరిగింది. పలు క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీలులో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి ట్రోఫీలు బహుమతులు అందించారు. యోగాతో పాటుగా పిటి డ్రిల్స్‌ను బాలికలు ప్రదర్శించారు. విజేతలకు డిఇఒ విజయ కుమారి అల్వాల్ పోలీసు స్టేషన్ మహిళా ఎస్ఐ అంబిక హెచ్ఎం సంధ్యారాణిలు బహుమతులు అందచేశారు.

టిఎస్ ఆర్టీసీలో బస్సులో ప్రయాణం
చేయాలని కళాకారుల అవగాహన

బోరబండ బస్టాండులో
టిఎస్ఆర్టీసి అందించే సేవల గురించి ప్రచారం చేస్తున్న కళాకారులు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : టిఎస్ ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికులకు ప్రయాణం సురక్షితము అనీ ప్రతి ఒక్కరు ఆర్టీసీలో ప్రయాణం చేయాలని అవగాహన కల్పిస్తూ బోరబండ బస్టాండులో స్థానికులకు ప్రయాణికులకు కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించారు. అదేవిధంగా తిరుపతికి వెళ్ళే ప్రయాణికుడు టియస్ ఆర్టీసీ బస్సులో వెళ్ళినట్లయితే అక్కడ స్వామి వారి దర్శనంతో పాటు అన్ని వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ప్రయాణికుడు ఆర్టీసీ బస్సులనే ఎక్కువ ఆదరిస్తున్నారని ఇంకా ప్రజల్లో మార్పు వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేసే బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని సూచించారు.

అభివృద్ధి అంటే కేవలం హైటెక్ సిటీ ఒక్కటేనా?

కేంద్ర పర్యాటక, సాంస్కృతికి శాఖా మంత్రి కిషన్‌రెడ్డి



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: అభివృద్ధి అంటే కేవలం హైటెక్ సిటీ ఒక్కటేనా? బస్తీల సమస్యలు పరిష్కారమైతేనే అభివృద్ధి అని కేంద్ర పరాట్యక, సాంస్కృతి, ఈశాన్య రాష్ట్రాభివృద్ధి వ్యవహారాల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్, రామ్‌నగర్ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు వివిధ శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. అడిక్‌మెట్ ఫ్లైఓవర్, లలితానగర్ కమ్యునిటీ హాల్, అంబర్‌నగర్, గణేష్‌నగర్, పోచమ్మ దేవాలయం, రిధం బజార్, అజామాబాద్ హట్స్, రామ్‌నగర్ ఎస్సార్టీ కమ్యునిటీ హాల్, అచ్చయ్యనగర్, హరి నగర్, అంబేద్కర్‌నగర్, బాగ్ లింగంపల్లి పాలమూరు బస్తీ, శ్రీరామ్‌నగర్, లంబాడితండ, సూర్యానగర్ నైబర్‌హుడ్ కమ్యునిటీ హాల్, ఎల్ఐజి, బాగ్‌లింగంపల్లి మీదుగా సాగింది. జిహెచ్ఎంసి హరికృష్ణ, వాటర్‌బోర్డు జిఎం రామకృష్ణ, ముషీరాబాద్ తహశీల్దార్ పి.అయ్యప్ప, జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సన్నీ, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ జి.పావనీ, సహాయ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై.మైత్రేయి, ఏఈ ఎం.విశ్వేష్ నాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కె.శివకుమార్, టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఏడీఈ ఎ.శ్రీనివాస్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలోప్రస్తావించిన సమస్యల త్వరితగతిన పరిష్కరించాలని కేంద్ర మంత్రి ఆదేశించారు. అభివృద్ధి అంటే రాష్ట్ర ప్రభుత్వం హైటెక్ సిటీ వైపు చూస్తోందని, కానీ పాతబస్తీ, సికింద్రాబాద్‌తో పాటు పలు నగరంలోని పలు డివిజన్‌లలోని ప్రజా సమస్య ల్ని గాలికొదిలేసిందని ఆరోపించదారు. బస్తీలో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారని, రోడ్లు సరిగా లేక మురుగునీరు పారుతూ జనం అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. అయినా వీటిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కేవలం హైటెల్‌సిటీపైనే దృష్టిపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నేత శ్యామ్‌సుందర్‌గౌడ్, కార్పొరేటర్లు సుప్రియా నవీన్ గౌడ్, రచనశ్రీ, రవిచారి, బిజెపి ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ రమేశ్‌రామ్, బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గసభ్యుడు పూస రాజు, బిజెపి సీనియర్ నేతలు ఆర్.శేషసాయి, సుబ్రహ్మణ్యబాబు, దర్గా నర్సింగరావు, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, బిజెపి ఒబీసీ సెల్ నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయి చంద్, బిజెపి మహిళామోర్చ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీపద్మజ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ మందిరంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

డిసిపి సాయి చైతన్యకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న బాలాజీ మందిరం కమిటి ప్రతినిధులు

చార్మినార్, డిసెంబరు 21 ప్రభాతవార్త : చార్మినార్ సమీపంలోని చౌక్ మైదాన్ శ్రీ బాలాజీ మందిరంలో జనవరి రెండవ తేదీన శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్యను బుధవారం మందిరం ప్రధాన పూజారులు శృంగారం రమణాచార్యులు,మందిరం కమిటి ప్రతినిధులు శ్రీనివాస్ బన్సల్,పారసాని వెంకటేష్‌లు కలిసి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

23న కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం రెండవ స్నాతకోత్సవం

చార్మినార్, డిసెంబరు 21 ప్రభాతవార్త : శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం రెండవ స్నాతకోత్సవం డిసెంబరు నెల 23వ తేదీన సిద్దిపేట జిల్లా ములుగులోని వర్శిటి ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో జరుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో పాటే ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం తనదైన శైలిలో విద్య, పరిశోధన, విస్తరణలో గత ఎనిమిది సంవత్సరాలలో అనేక విజయాలను సాధించింది. విశ్వవిద్యాలయం దాదాపు 25 జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు,రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, శాస్త్రీయ సంస్థలతో అవగాహన (ఎంఒయు) ఒప్పందం చేసుకుంది.డిసెంబరు నెల 23వ తేదీన జరగనున్న శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం రెండవ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ తమిళ సై సౌందర్ రాజన్ డిస్టంగ్విష్డ్ చీఫ్ గెస్ట్‌గా, భాతర వ్యవసాయ పరిశోధన మండలి హార్టికల్చరల్ సైన్సు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్.ఆనంద్ కుమార్ సింగ్ చీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని అధికారులు వెల్లడించారు.కాగా విశ్వవిద్యాలయం రెండవ స్నాతకోత్సవంలో 575 మందికి డిగ్రీ పట్టాలు అందించనున్నారు.ఇందులో 482 అండర్ గ్రాడ్యుయేట్, 76 పోస్ట్ గ్రాడ్యుయేట్,17 పిహెచ్‌డి పట్టాలు విద్యార్థులకు అందజేయనున్నారు. 11 బంగారు పతకాలను రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర్ రాజన్ విద్యార్థులకు ప్రధానం చేయనున్నారని విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు.

విద్యార్థులకు విలువలతో కూడిన
నాణ్యమైన విద్యను అందించాలి
ప్రొఫెసర్ విశ్వనాథం

కంటోన్మెంట్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: విద్యార్థి దశలోనే విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించినట్లైతే వారు దేశానికి, సమసమాజానికి ఉపయోగపడేలా ఎదుగుతారని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ విశ్వనాథం సూచించారు. బుధవారం సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో ఓల్డ్ అల్వాల్‌కు చెందిన లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలకు అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ భక్తి, సాంస్కృతిని బోదించాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు విద్యా సంస్థల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమాజంలో డబ్బు ముఖ్యమైనది అయినప్పటికి దానిక

పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూము ఇవ్వాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్

అల్వాల్, డిసెంబరు 21 ప్రభాతవార్త: పేద ప్రజలకు ఇండ్లు స్థలాలు డబుల్ బెడ్‌రూము ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేష్ విమర్శించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ అల్వాల్ మండలం సమితి ఆధ్వర్యంలలో ధర్నా నిర్వహించడం జరిగింది. అంతకు ముందు బాలమల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు అనేక సమస్యలతో బాదలు పడుతున్నారని పేర్కొన్నారు. ఇండ్లు స్థలాలు డబుల్ బెడ్‌రూము రేషన్ కార్డులు పించన్‌లు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. కౌకూర్ సర్వే నెంబరు 27ను పరిరక్షించాలని యాప్రాల్‌లోని సర్వే నెంబరు 171 ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. కార్పొరేటర్ సంస్థలు లభ్యం పొందుతున్నాయని పేదలకు ఒరిగేది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ప్రజా రంజక పాలన అంటూ అందలం ఎక్కిన సీఎం కెసిఆర్ పేదలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హమీలను నెరవే ర్చాలని లేని పక్షంలో తాము ప్రజా పోరాటాలకు మరింత పదును పెడతామని స్పష్టం చేశారు. అంతకు ముందు తహసీల్దార్ నాగమణికి ప్రజా సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని బాలమల్లేష్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతలు కృష్ణమూర్తి సహదేవ్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆశ్రితవత్సల అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

ఎమ్మెల్సీ రాజుకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న వేదపండితులు

దుండిగల్, డిసెంబర్ 21 ప్రభాత వార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని శ్రీశ్రీశ్రీ ఆశ్రితవత్సల అయ్యప్పస్వామి ఆలయం నాలుగవ వార్షికోత్సవం వేడుకలకు కన్నుల పండువగా జరిగాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించారు. ఈవేడుకలకు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా బావిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని అభిలషించారు. స్వామివారి తీర్థప్రసాదాలను వేదపండితులు ఆయనకు అందించి ఆశీర్వచనం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ అయ్యప్పస్వాములకు బిక్షను వడ్డించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్‌సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, ఆలయకమిటి సభ్యులు, నాయకులు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

మహా సభలకు బయలుదేరిన జర్నలిస్టులు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఉద్యమాలు చేసిన జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) కూకట్‌పల్లి కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎర్ర యాకన్నలు అన్నారు. బుధవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) మేడ్చల్ జిల్లా మహాసభలకు కూకట్‌పల్లి కమిటీ నుండి భారీ ఎత్తున జర్నలిస్టులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో తెలంగాణ స్వరాష్ట్రం కోసం జర్నలిస్టులు పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారన్నారు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143)గా రూపాంతరం చెంది జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కొహిర్ నాగరాజు, సురేష్, ధనంజయచారి, భాస్కర్‌చారి, మోహన్ భైరాగి, లక్ష్మణ్‌గౌడ్, గోపి, నర్సింహారావు, దేవేందర్, బలరాం, రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.70 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో రూ.70లక్షలతో నిర్మించతలపెట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. వాలిటి సూపర్‌మార్కెట్ వద్ద రూ.15లక్షలతో, రాఘవేంద్ర టాలెంట్‌స్కూల్ వద్ద రూ.40లక్షలతో అదే విధంగా ఆనంద్ హాస్పిటల్ వద్ద రూ.15లక్షలతో రోడ్లను అభివృద్ధి చేయబోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ్, జిహెచ్ఎంసి డీఈఈ సన్నీ, ఏఈ విశ్వేస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు కొండపల్లి మాధవ్, ఖదీర్, గురుదీప్, అస్లామ్ తదితరులు పాల్గొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను కూడా ప్రణాళికాబద్ధంగా అమలు చేయడం జరుగుతుందని వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.

విధి నిర్వాహణతో పాటు క్రీడా

రంగాల్లో ప్రతిభ కనబర్చాలి: జెడ్‌సీ

క్రీడల్లో విజయం సాధించిన జిహెచ్ఎంసి ఉద్యోగులను అభినందిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు ప్రకాశ్

అడ్డగుట్ట,డిసెంబర్ 21 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి సిబ్బంది విధి నిర్వాహనతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చడం అభినందనీయమని జోనల్ కమిషనర్ బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో విజయం సాధించిన స్వప్న సబ్‌హేత్, స్వరూప, శర్మ క్రీడాకారులను జోనల్ కమిషనర్ క్రీడాకారులకు ట్రోఫీని అందజేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఇ.యు. గుర్తింపు పొందిన జోనల్ అధ్యక్షుడు ప్రకాశ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్, యూనియన్ నాయకులు ఆశ్రప్ అలీ, సాయిబాబా పాల్గొన్నారు.

మాన్‌గరోడి బస్తీలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించాలి

మాజీ ఎంపీ వినోద్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేషనల్ ఫోరం అధ్యక్షుడు గడప నాగయ్య తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: దక్షిణ భారత దేశంలో అతి పెద్ద మురికివాడగా పేరొంది అడ్డగుట్ట మాన్‌గరోడి బస్తీలో 40 యేండ్ల క్రితం నిర్మించిన పక్కా ఇండ్లు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయని, వాటిని తొలగించి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షుడు గడప నాగయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాన్‌గరోడి బస్తీ పౌండర్ యు.సనాధన్, మహేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి పాలకమండలి

ఆమోదం తెలుపకపోవడం పెద్ద కుట్ర

బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్

తార్నాక, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఓ.యూలో ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఓ.యూ పాలకమండలి ఆమోదం తెలుపకపోవడంలో పెద్ద కుట్రే దాగి ఉందని బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ.యూలో మాట్లడుతూ ఉద్యోగాల భర్తీకి పాలకమండలి ఆమోదం తెలుపకపోవడం వెనుక వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ కృట్ర చేస్తున్నట్లుందని వేల్పుల సంజయ్ ఆరోపించారు. గతం 40సంవత్సరాలుగా ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ నాన్ టీచింగ్ ఉద్యాగాలను భర్తీ చేయడం లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సుము ఖంగా ఉన్నా విసి యే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాలీలను భర్తి చేయకుంటే భహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సంజయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామి, భాస్కర్, గదరాజు జోషి, నగేష్, సత్యం,ఆనంద్, మహేష్ బాబు, వెంకట్ తధితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంకు గురైన టిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ప్రభుత్వ విప్ గాంధీ

నర్సింహారెడ్డిని పరామర్శిస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ

కెపి హెచ్‌బి కాలనీ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్‌కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు మెంబర్ నర్సింహారెడ్డి ఇటీవల అనారోగ్యంకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎ.శ్రీనివాస్‌యాదవ్, జి.పెద్ద భాస్కర్‌రావు, ఎండి.ఇబ్రహీం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్లలకు ఆర్థిక సహాయం

నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పేదింటి ఆడపిల్లలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు హేమ్ మనిసాయినాయుడు, తేజోమైనాయుడు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో ఎవరికైనా ఏదైనా బాధతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి దృష్టికి వస్తే వెంటనే స్పందించి వారి పాకెట్ మనీ నుంచి స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం చేయడం అలవాటుగా మారింది. ఇటీవల నగరంలోని పిర్జాదిగూడకు చెందిన వెంకటప్పయ్య అనే ఆటో డ్రైవరుకు ఐదుగురు ఆడపిల్లలు ఉండటంతో వారిలో ముగ్గురు చికిత్స కూడా లేని నరాల సంబంధిత వ్యాదితో బాదపడుతున్నారని తెలుసుకున్నారు. వారి వైద్యం కోసం తల్లిదండ్రులు అప్పులుచేసిమరీ వైద్యం చేయిస్తున్నట్లు తెలుసుకున్నారు. చిన్నారులు మనసు కలించి వేసి తమ వంతుగా వారిని వారి వైద్యం కోసం సహాయం చేయాలనే సదురుద్దేశ్యంతో ముందుకు వచ్చారు. వివేకానంద నగర్ కాలనీకి చెందిన లయన్స్ క్లబ్ సెక్రటరీ కెల్లా వెంకటరావు పిల్లలయిన హేమ్ మణి సాయినాయుడు, తేజోమయి నాయుడులు వారు దాచుకున్న కిడ్డి బ్యాంకు నుంచి రూ. 15వేల 648 లను వారి కుటుంబానికి అందజేశారు.

టిసిటిఎన్‌జిఓసిఓ నూతన కార్యవర్గం ఏర్పాటు

గన్‌ఫౌండ్రి, డిసెంబర్21 ప్రభాతవార్త: తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ ఎన్‌జిఓ కేంద్ర సంఘం,పంజాగుట్ట డివిజన్‌శాఖ ఎన్నికలలో అధ్యక్షులుగా ఎం.నాగనాయక్, కార్యదర్శిగా ఎతెశాముల్‌హక్, అసోసియేట్ అధ్యక్షులుగా సయ్యద్‌అహ్మద్‌అలీ, కోశాధికారిగా ఎస్.భవానిలు ఎన్నికయ్యారు.వారు టిసిటిఎన్‌జిఓల కేంద్రసంఘం రాష్ట్ర అధ్యక్షులు రావులప్రదీప్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రహమత్‌అలీ, అసోసియేట్ అధ్యక్షులు హరిప్రసాద్, కోశాధికారి దేవులపల్లి శ్రీనివాస్‌రావు, ఎన్నికల అధికారిగా మల్యాల మధు, అశోక్‌లు వ్యవహరించారు. ఉపాధ్యక్షులుగా ఎం.సుధారెడ్డి, మహ్మద్ జాకీర్, పి.విశాల్‌రెడ్డి,కె.ఎం సంజీవకుమార్,ఎం.రషీద్, అనీష్,డి.సురేష్,జాయింట్ సెక్రటరీలుగా ఎన్.రాజ్‌కుమార్, ఆఫీస్ సెక్రటరీగా ఎం.సతీష్,బి.సైదులు కె.మాధవరెడ్డి,పి.వేణుగోపాల్, ఎం.శ్రీరామ్‌నాయక్, జి.సాధన, బి.అశోక్‌కుమార్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.డివిజన్ జాయింట్ కమీషనర్ కె.హరిత, డిప్యూటి కమీషనర్ శశిధర్ చారిలను కలిశారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ డివిజన్ అధ్యక్షులు అబ్దుల్‌మాలిక్,బాలాజీ,సికి ంద్రాబాద్ కె.సందీప్, అబిడ్స్ డివిజన్ అసోసియేట్ అధ్యక్షులు సయ్యద్‌ఖాన్, కోశాధికారి రంగస్వామి, బషీర్‌లు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలి : సిపిఐ డిమాండ్

కంటోన్మెంట్,డిసెంబర్ 21 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన లబ్దిదారులకు ఇవ్వాలని, పైరా కారులకు, అధికార పార్టీకి చెందిన నాయకులకు పథకాలు అందజేస్తే సించేది సిపిఐ జిల్లా కార్యదర్శి స్టాలిన్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను ఇవ్వాలని డిమాండ్ చేసస్తూ బుధవారం మారేడ్‌పల్లి తహశీల్‌కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, ఆసరా పింఛన్లు సకాలంలో చెల్లించాలని ప్లే కార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కన్వీనర్ కాంపల్లి శ్రీనివాస్, నాయకులు కొమురెల్లి బాబు, అమర్‌ఖాన్, యాదగిరి, రంజిత్ సింగ్, లలీఫ్, రసీద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు సహాయంగా కెసిఆర్ పథకాలు: ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ నేతాజి నగర్‌లో
షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడ లేని విధంగా మహిళల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ కేసీఆర్ కిట్ వంటి పథకాలను తీసుకువచ్చి మహిళల స్వలంభన కోసం కృషిచేస్తున్న గొప్పనాయకుడు కేసిఆర్ అనీ బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బుధవారం ఎర్రగడ్డ నేతాజి నగర్‌లో దాదాపు 30 మంది లబ్దిదారులకు షాదీముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. దీనితో ఆప్రాంతం అంతా పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడపిల్లల తండ్రి అప్పు లేకుండా పెళ్లి చేసే విధంగా ఈపథకం ద్వారా ఎంతో సహాయ పడుతున్నారన్నారు.అందుకు ఆకుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్‌కు డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ షాహిన్ బేగం, మాజీ కార్పోరేటర్ ఎమ్‌డి షరీఫ్, డివిజన్ అధ్యక్షులు డి. సంజీవ, కాంటెస్టెడ్ కార్పోరేటర్ పల్లవి యాదవ్, హాజీమ్, ఎమ్‌డి పాషా, జమీల్, నజీరహ్మాద్, ముస్తాక్, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మండల పూజకు ఎమ్మెల్యేకు ఆహ్వానం.. బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2లోని శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈనెల 26వతేదీన అత్యంత వైభవోపేతంగా నిర్వహించే అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవానికి ఆలయ కమిటి తరపున స్థానిక శాసన సభ్యులు మాగంటిగోపినాథ్‌ను ఆహ్వానించారు. ఈఅయ్యప్ప స్వామి మండల పూజను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు జి లక్ష్మణ్‌గౌడ్, పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విజయ్‌కుమార్, బాలకృష్ణ, తివారి, నాగరాజు, రాము, కాశీరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

బిటిరోడ్డు ప్యాచ్ పనుల పరిశీలన

బిటిరోడ్డుప్యాచ్‌పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ప్రజలకు నిరంతరం అందుబాటులో అభివృద్ధి పనులనుచేపట్టడం జరుగుతుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్‌కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. డివిజన్ పరిధిలోని చిన్నబజార్, కబుతర్‌ఖానా తదితర బస్తీలలో అధ్వాన్నంగా మారిన రహదారులపై బిటిరోడ్డుప్యాచ్ వేయించడం వేయించడం జరుగుతుందన్నారు. మంచినీటి, డ్రైనేజీ, విద్యుత్‌దీపాల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనదృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మజీస్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న సిఎండీ రఘుమారెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 21,ప్రభాతవార్త: దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేటర్ కార్యాలయంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థలో పనిచేసే క్రైస్తవ ఉద్యోగులు, అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘుమారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా సిఎండీ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్నిమతాల సారాంశం ఒక్కటేనని మతాలన్ని మంచినే బోధిస్తాయన్నారు. సంస్థలో పనిచేసే ఉద్యోగులు తమ వినియోగదారులకు నాణ్యమైన నమ్మకమైన సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్‌రెడ్డి, కె,.రాములు, జి.పర్వతం, స్వామిరెడ్డి, గోపాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాలకుల ఆధిపత్య ధోరణితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దళిత బహుజనులు అణచివేతకు గురయ్యారు

బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: పాలకుల ఆధిపత్య దోరణి కారణంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, దళిత బహుజనులు నేటికి అణచివేతకు గురవుతూనే ఉన్నారని బహుజన ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఏర్పాటైంది. నల్ల లక్ష్మణ్‌తో పాటు నోముల గణేష్, చింతకింది రమేశ్, ముసునూరి యాదగిరి, మోత్కుపల్లి రఘు, టంటం జహంగీర్, కొండని లక్ష్మణ్, పారందస్వామి, నకిరెకంటి శ్రీనివాస్‌గౌడ్, రెడపాకశరత్, పంది రమేశ్, ముక్కెర రమేశ్, నాయిని యాదయ్య, కుంకుడుపాల రవితో పాటు బహుజన ఉద్యోగస్తుల రాష్ట్ర కమిటీ సభ్యులు ఉదిరి ఈదాలు, నరేశ్, న్యాయవాది, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ బుచ్చిబాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయపరంగా అధమ పాతాళంలోకి నెట్టివేయబడుతున్నారని, నాటి నుంచి నేటివరకు జరుగుతున్న ఒక సాంఘిక దురాచారం అదే కులవివక్ష అని అన్నారు. ఇలాంటి సాంఘిక దురాచారం వల్లనే ఐక్యరాజ్య సమితిలో సమతిలో మనకు శాశ్వత సభ్యత్వ రాలేదేమోనని సందేహాన్ని వ్యక్తం చేశారు. చిన్న చచిన్న పథకాలతో మభ్యపెట్టి లక్షలు, కోట్లు ఖర్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించుకుని అడ్డంపెట్టుకుని, సకల సౌకర్యాలు పొందుతూ ఆర్థికంగా పెరిగి పెద్దగై మరింత కీర్తిప్రతిష్టలు పెంచుకుంటున్నారని అన్నారు. దళితులుగా అణగారినవర్గాలుగా దారిద్రపు కోరల్లో చిక్కి పేదలుమరింత పేదులుగా రోడ్డుమీద అడ్డాకూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్‌లు సరిగ్గా అమలు జరగడం లేదనని, జరిగినా ఏ మూలనా సరిపోవడం లేదని అన్నారు. సంక్షేమం పేరిట పారిశ్రామిక వసతుల కోసం కార్పొరేట్‌లకు భూమి ఉన్న రైతులకు లక్షల కోట్లు రాయితీలిస్తున్నారని, తరతరాలుగా అణచివేతకు వారికి అతి స్వల్ప రిజర్వేషన్‌లకే గగ్గోలు పెడుతున్నారని అన్నారు. కులాలను పెంచిపోషిస్తూ సమసమాజ నిర్మాణానికి బీటలు వేస్తూ బహుజనులను బానిసలుగా మార్చే పరిస్థితులు ద్వితీయశ్రేణి భారత పౌరులుగా బ్రతికే పరిస్థితులు కల్పిస్తున్నారని అన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి : టీ.ఎన్

కంటోన్మెంట్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మహిళలు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాల్లో అబివృద్ధి చెందాలని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్. బేగంపేట్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రావ్‌లు తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ 2వ వార్డు అర్జున్ నగర్, అన్నా నగర్‌లలో ఏర్పాటు చేసిన మహిళా మిత్ర కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ అధికారి సత్య లక్ష్మి, డి.ఐ.దెబోరా, మహిళా నాయకురాళ్లు కవిత, జ్యోతి, దేవులపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కలసి కట్టుగా పనిచేద్దాం

యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ముషీరాబాద్ కాంగ్రెస్ నేత ఎం.అనిల్ కుమార్ యాదవ్

సమావేశంలో ప్రసంగిస్తున్న అనిల్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, డిసెంబర్ 21, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కలసి కట్టుగా పనిచేద్దామని ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ముషీరాబాద్ కాంగ్రెస్ నేత ఎం.అనిల్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం భోలక్‌పూర్ డివిజన్ తాళ్లబస్తీ కమ్యూనిటీహాల్ నందు ముషీరాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడుతోందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రతో ప్రజల చూపు కాంగ్రెస్ వైపు మళ్లిందని, త్వరలోనే ముషీరాబాద్ నియోజకవర్గంలో కూడా గడప గడపకూ జోడో యాత్ర ప్రారంభిస్తామని తెలిపారు. కార్యకర్తలందరూ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు క్రిందిస్థాయి నుండి పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పోరేటర్‌లు వాజిద్‌హుస్సేన్, కల్పనాయాదవ్, నేతలు వీడీ కృష్ణ, ధర్మేందర్, పాశం అనిల్‌కుమార్ యాదవ్, సాయిబాబా, లక్ష్మణ్, అభిషేక్‌రెడ్డి, కేఆర్‌కే ప్రసాద్, కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఐదో వార్డు కార్పోరేటర్ శ్రీనాథ్‌రెడ్డి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని ఐదో వార్డులో జరిగిన శానిటేషన్ డ్రైవ్‌

ఛలో ఖమ్మం బహిరంగ సభకు తరలివెళ్లిన టీడీపీ నేతలు

పి.సాయిబాబా ఆధ్వర్యంలో ఛలో ఖమ్మంకు బయల్దేరిన టీడీపీ నేతలు

ధర్నాచౌక్.. ఛలో ఖమ్మం బహిరంగ సభకు సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయి బాబా ఆధ్వర్యంలో ఇందిరాపార్కు చౌరస్తా నుండి తెలుగుదేశం పార్టీ నేతలు తరలి వెళ్లారు. బుధవారం మధ్యాహ్నం ఖమ్మం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో తెలం గాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరు గుతున్న బహిరంగసభకు వివిధ వాహనాలలో ర్యాలీగా వారు బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాల రాజ్ గౌడ్, సి.హెచ్. విజయశ్రీ, పుష్పాల బాలకృష్ణ, ప్రదీప్‌గౌడ్, ఆర్.విజయ, రబ్బాని, వీరబాబు పాల్గొన్నారు.

అదేవిధంగా తెలుగుదేశం సికింద్రాబాద్ పార్లమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఖమ్మంకు తరలి వెళ్లారు. బుధవారం ఉదయం హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలు, నాయకులు పలు వాహనాలలో హైదరాబాద్ నుండి ఖమ్మంకు బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు సి.హెచ్ ప్రదీప్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, రాపర్తి విజయ్, పసుపు సురేందర్, అఖిల్‌రాజ్, ప్రతీష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మం టీడీపీ సభకు భారీగా తరలివెళ్లిన కార్వాన్ నాయకులు

లంగర్‌హౌస్ నుంచి తరలివెళ్తున్న టీడీపీ నాయకులు

మెహిదీపట్నం.. తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కార్వాన్ నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెల్లారు. టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ ఏఎస్.రావు ఆధ్వర్యంలో మొదటగా లంగర్‌హౌస్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేశారు. అక్కడి నుంచి తరలివెల్తున్న టీడీపీ కార్యకర్తల వాహనాన్ని ఏఎస్.రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏఎస్.రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ కి పూర్వవైభవం రానుందన్నారు. కార్యకర్తలే టీడీపీకి బలమన్నారు. తరలివెల్లిన వారిలో నాయకులు సురేష్, నర్సింగ్‌రావు, అనీల్‌కుమార్, వినోద్, అహ్మద్‌శరీఫ్, ప్రదీప్ కుమార్ ఉన్నారు.

గుడిమల్కాపూర్ నుండి... తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుగిడి అనూప్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఖమ్మం జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభకు తరలివెల్లారు. బుగిడి అనూప్ కుమార్ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బహిరంగ సభకు తరలివెల్లారు. ఈ సందర్భంగా అనూప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ తిరుగులేదన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. తరలివెల్లిన వారిలో నాయకులు బండారి వెంకటేష్, సురేందర్‌సింగ్, నర్సింగ్‌రావు, దేవేందర్ ఉన్నారు.

టిడిపితోనే రాజకీయ చైతన్యం వచ్చింది : ముప్పిడిగోపాల్


మాజీ సిఎం దివంగత ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ముప్పిడిగోపాల్ తదితరులు

కంటోన్మెంట్.. తెలుదేశం పార్టీతోనే తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ చైతన్యం వచ్చిందని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ముప్పిడిగోపాల్ తెలిపారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించిన టిడిపి బహిరంగ సభకు కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు ముప్పిడిగోపాల్ ఆధ్వర్యంలో వందలాది మంది తరలి వెళ్ళారు. ముందుకు రసూల్‌పుర చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఊరేగింపుగా తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్, మల్కాజిగిరి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.గౌరిశంకర్ యాదవ్, నాయకులు టీ.ఎన్.నరహరి, షేక్ బాబా పాల్గొన్నారు.

టిటిడిపి పున: నిర్మాణ సభకు తరలి వెళ్లిన చార్మినార్ టిడిపి నాయకులు

ఛలో ఖమ్మం కార్యక్రమానికి వెళ్తున్న చార్మినార్ టిడిపి నాయకులు

చార్మినార్.. ఖమ్మంలో జరుగుతున్న టిటిడిపి పున: నిర్మాణ సభకు చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి నాయకులు బుధవారం తరలి వెళ్లారు. చార్మినార్ నియోజకవర్గం పరిధిలోని హరిబౌలిలో పార్టీ పతాకాన్ని ఎగురు వేసిన అనంతరం టిటిడిపి కార్యానిర్వాహక కార్యదర్శి పెద్దొజు రవీంద్ర చారి, టిడిపి కార్యదర్శి డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్, రాష్ట్ర ఎస్‌సి సెల్ విభాగం ఉపాధ్యక్షలు జోగేందర్ సింగ్, టిడిపి సీనియర్ నాయకులు జి. శంకర్ ముదిరాజ్, బివై శ్రీ కాంత్, దుర్గేష్, విజయ్ రాటి దీపక్, జైష్వాల్, యాదయ్య, నితేష్ కాగడా, హరినేష్ కాగడా, అరుణ నేష్ ప్రమిత్ కుమార్, వినోద్ సింగ్, రిషికాంత్, రుద్రాక్ష, రితిక్ సింగ్, రాహుల్, నితిన్ ఆశిష్, అభినయ్‌లు పాల్గొన్నారు.

ఖమ్మంలో జరిగిన టిడిపి బహిరంగ సభకు తరలి వెళ్ళిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ.. తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కూకట్‌పల్లి నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు బుధవారం తరలి వెళ్లారు. కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కెపిహెచ్‌బి ఫేజ్3 వినాయకుడి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా ఖమ్మం సభకు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తెదేపా తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉప్పల పద్మాచౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, రామకృష్ణ,రమాదేవి, ఉమ చిరుమామిళ్ళ, కొల్లూరి శ్రీనివాస్, కిషోర్ కేతినేని, వేణు బత్తుల, డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు కాకర్ల గోపికృష్ణ చౌదరి, అశోక్, ప్రవీణ్, గోపి, పూర్ణ, చైతన్య, కిషోర్, హరీష్, సునీత, మణేమ్మ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఆటోలను నిషేధిస్తే ఉద్యమం తప్పదు

సమావేశంలో మాట్లాడుతున్న వినోద్, దయానంద్

సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త: నగరంలో ఆటో రిక్షాలను నిషేదించడం వల్ల లక్షలాదిగా ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడతాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారిని అదుకుని న్యాయం చేయాలని పేద ప్రజల పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. లేని పక్షంలో వేలాది ఆటో రిక్షాలతో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని సమితి హెచ్చరించింది. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి అధ్యక్షుడు వయ్యా వినోద్, ఆటో కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దయానంద్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్‌కుమార్, ఆర్టీఎ అధికారులు కలిసి ఆటో డ్రైవర్లను వేధింపులకు గురిచేసేందుకు విడుదల చేసిన జివొ నెంబరు 137ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షల రూపాయల విలువగల లగ్జరి వాహనాలకు అనుమతులు ఇస్తున్న రవాణా శాఖ పోట్టకూటి కోసం ఆటోలను నడుపుతున్న డ్రైవర్లపై తమ ప్రతాపం చూపించడం దారుణమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులను కాపాడటం కోసం ప్రభుత్వాలు గతంలో 20 వేల నూతన ఆటోలకు పర్మిషన్‌లు ఇచ్చాయని సొంత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వింత పోకడలతో డ్రైవర్లపై విరుచుకుపడుతున్నదని వారు ధ్వజమెత్తారు.

ఖమ్మం తరలివెళ్లిన టిడిపి నాయకులు

ఘట్‌కేసర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త: ఖమ్మంలో బుధవారం జరిగిన తెలంగాణ తెలుగుదేశంపార్టీ శంఖారావం బహిరంగసభకు ఘట్‌కేసర్ నుంచి ఆపార్టీ నాయకులు తరలివెళ్లారు. ఓఆర్‌ఆర్ వంతెన వద్ద నుంచి వాహనాలలో ర్యాలీగా ఖమ్మం బయలు దేరారు. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ రవికుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం నుంచి నాయకులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న శంఖారావం సభకు వెళ్లారు.

మృతుని కుటుంబానికి చేయూత

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న సంజీవరెడ్డి, మారయ్య తదితరులు

దుండిగల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి చర్చిగాగిల్లాపూర్ ఇటీవల హత్యకు గురైన మొక్కల రమేష్ కుటుంబసభ్యులను బుధవారం అఖిలభారత వడ్డెర సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు మద్దికుంట సంజీవరెడ్డిలు కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా సంజీవరెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు పునారావృత్తం కాకుండా చూడడంతో పాటు కాలనీలో ఏర్పాటు చేసిన బెల్ట్‌షాపులను వెంటనే తొలగించే విధంగా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. సమస్యను సైబరాబాద్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు మారయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మల్లేష్, నాగేష్, రమేష్, రాష్ట్ర నాయకులు దండవుల రామక్రిష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

దేవిబాగ్‌లో ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రేణు సోనీ

చార్మినార్,డిసెంబరు 21 ప్రభాతవార్త : పాతబస్తీ దేవిబాగ్‌లో శ్రీ హరిఓం పాలిక్లినిక్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది.వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ రేణు సోనీ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను అన్ని విధాల సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు.ట్రస్టీ గౌరీ శంకర్ సోనీ, సీతాదేవి, డాక్టర్లు మహ్మద్ రఫీ, జవహర్ ఖాన్, కృష్ణ, కార్తీక్, రాజేష్‌తో పాటు హరి ఓం పాలి క్లినిక్ ప్రతినిధులు నవల్ కిశోర్ జాజు, బాబులాల్ సోనీ,పియూష్ సోనీ,నికిల్ సోనీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర కస్ట్యూమర్, సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్‌గా సర్దార్ రవీందర్ సింగ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు సరాఫ్ సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో రవీందర్ సింగ్‌కు పుష్పగుచ్చం అందజేసి శలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సికింద్రాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పుస్తకాల కవిత

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పుస్తకాల కవితస్తూ మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు నియమించారు. ఈ మేరకు నియామకం పత్రాలను మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, అందుకున్న నియామకపత్రాలను అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్‌లలో పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మహిళా నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తానని కవిత అన్నారు. పార్టీ తనకు ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.

ఘనంగా ఒయూ బిజినెస్ మేనేజ్‌మెంట్

కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

కాలేజ్ ఆవరణలో డ్యాన్సులు చేస్తున్న విద్యార్థులు

తార్నాక, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు కాలేజ్ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రొఫెసర్లు భారతీయ సంస్కృతి సాంప్రదాయ పద్ధతిలో వేడుకల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. విద్యార్థులతు సాంప్రదాయ దుస్తులు దరించి డ్యాన్సులు, నృత్యాలు ఆడిపాడారు. వేడుకలను లాంఛనంగా ప్రారంభించిన ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ. శ్రీరాములు మాట్లాడుతూ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతో మంది ఇక్కడ చదుకొని ఉన్నత స్థానాల్లో ఉండటం ఓ.యూకు గర్వకారణం అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సహకారంతో నూత భవనాన్ని నిర్మించబోతున్నట్లు చెప్పారు. సంవత్సరం పాటు ఈ వేడుకలు ఉంటాయన్నారు.

పేదింటి ఆడపడుచులకు వరం

కల్యాణలక్ష్మి, షాదీముబారక్

ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు కవాడీగూడ, ముషీరాబాద్ కార్పొరేటర్లు రచనశ్రీ, సుప్రియా నవీన్ గౌడ్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ, గాంధీనగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్‌తో కలిసి లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి అందించారు. డివిజన్‌లోని టిఆర్టీ కమ్యునిటీ హాల్‌లో లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున చెక్కులను అందించారు. పేదింటి ఆడపడుచుల పెళ్ళిలకు ఈ పథకం ఎంతో లబ్దిచేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిక్‌మెట్, రామ్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మోజెస్, గాంధీనగర్ డివిజన్ బిఆర్ఎస్ నేతలు ఎర్రం శ్రీనివాస్‌గుప్త, ముఠానరేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్,గడ్డమీది శ్రీనివాస్, గుండు జగదీశ్, మారిశెట్టి నర్సింగరావు, ఎస్టీ.ప్రేమ్, పున్న సత్యనారాయణ, జి.వెంకటేశ్, పి.సత్యనారాయణ, బిజెపి నేతలు నవీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్మరణతో సర్వ పాపాలు తొలుగుతాయి

ఇరుముడితో శబరిమలకు వెళ్లిన బండ్లగూడ మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ జాగీర్ హనుమాన్ దేవాలయం నుంచి శబరిమలకు బయలుదేరి వెళ్తున్న మేయర్ మహేందర్‌గౌడ్ తదితర స్వాములు

నార్సింగి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కలియుగ ప్రత్యక్ష దైవమైన హరిహర తనయుడు అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు అయ్యప్ప మాలలు ధరించిన స్వాములంతా ఇరుముడులతో వెళ్తారు. అయ్యప్ప మాల వేసుకున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ గత 40.రోజులుగా నియమ, నిష్టలతో మండల దీక్షను చేశారు. గురుస్వాముల ఆశీర్వాదాలు అందుకొని బుధవారం బండ్లగూడలోని హనుమాన్ దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాల ధారులు, భక్తులు చేసిన అయ్యప్ప శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామంతో మారుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా మేయర్ మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ అనుక్షణం అయ్యప్ప నామాన్ని స్మరించడం వలన మనం చేసిన సర్వ పాపాలు తొలగిపోతాయన్నారు. హైందవ దర్శంలో ఏ పూజ చేసినా, ఏ పర్వదినం చేసినా దాని వెనుకాల ఆరోగ్య రహస్యం దాగి ఉంటుందని తెలిపారు. చన్నీటి స్నానాలు చేయడం, కఠిక నేలపై పండుకోవడం, ఒంటిపూట భోజనం చేయడం, అనుక్షణం అయ్యప్ప నామస్మరణం చేయడం వంటి నియమాలన్నీ మనకు ఆరోగ్యంను ప్రసాదిస్తాయన్నారు. ఆరోగ్యం, మానసిక సంతృప్తి లభించడం వలన ఏటేటా లక్షలాది మంది అయ్యప్ప మాలలు ధరించి శబరిమలకు వెళ్తున్నారని తెలిపారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ

కిస్మస్ కానుకలను అందచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్

బేగంబజార్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: కిస్మస్ పండుగను, పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న క్రైస్తవ సోదరులకు,సోదరీమణులకు,కానుకలను గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్ అందచేశారు.జాంబాగ్ డివిన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్ని క్రైస్తవులకు ప్రభుత్వం తరపున కానుకలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వెస్లీచర్చి ప్రతినిధులు రత్నాకర్, ప్రకాష్, మున్సిపల్ ధికారులు విద్యాసాగర్,బల్విర్‌సింగ్,బిఆర్ఎస్ జాంబాగ్ డివిజన్ అధ్యక్షులు మీసాలక్రాం తి,పద్మ, ఉమారాణి,డివిజన్ ఆర్గనైజర్ సాయిబాబా,బాల్‌ముకుంద్, శశాంక్,జూలీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం సికింద్రాబాద్ పార్లమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్ ఆధ్వర్యంలో ఖమ్మం బహిరంగ సభకు తరలి వెళ్తున్న టీడీపీ నేతలు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

ఘట్‌కేసర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశపుహాలులో బుధవారం క్రిస్‌మస్ సందర్భంగా క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని 11 గ్రామపంచాయతీల పరిధిలోని చర్చిల ద్వారా 200 మంది క్రైస్తవ లబ్దిదారులకు క్రిస్‌మస్ కానుకలను అందజేశారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యుల చేతుల మీదుగా దుస్తులను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి యేటా క్రిస్‌మస్‌కు క్రైస్తవులకు బట్టలను పంపిణీ చేస్తుందన్నారు. సర్వ మతాల ప్రజల ముఖ్యమైన పండుగల సందర్భంగా దుస్తులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ యేళ్ల అరుణ, వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, మండల రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, ఎంపిఓ నందకిషోర్, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, బైరు రమాదేవి, కొంతం వెంకట్‌రెడ్డి, వంగూరి శివశంకర్, ఎంపిటిసి సభ్యులు గట్టగళ్ల రవి పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి సంగీతం దోహదపడుతుంది

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: మానసిక ఉల్లాసానికి సంగీతం దోహదపడుతుందని ఫీర్జాదిగూడ మేయర్ జక్క వెంకటరెడ్డి అన్నారు. ప్రభంజన్, యోగిత ప్రభంజన్ ఆధ్వర్యంలో గాయనీ గాయకులు సురేఖామూర్తి, చింతలపూడి త్రినాథరావులకు ఆత్మీయ సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సత్కరించిన అనంతరం జక్క వెంకటరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. సభకు ముందు ప్రముఖ గాయని, నిర్వాహక సంస్థ వ్యవస్థాపకులు యోగిత ప్రభంజన్, అక్కిరాజు ప్రభంజన్ నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన గీతాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో సినీనటుడు రాంకి, హైకోర్టు న్యాయవాది శ్రీదేవి పుల్లెల, స్వరాంజలి చైర్మన్ కవిత చక్ర, మేడి సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ మేడి వెంకటేశ్వరరావు, పారిశ్రామికవేత్త ఎల్.పి.రావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

EE, సర్కిల్-13, కార్వాన్ (KZ), 1వ అంతస్తు, ఖైరతాబాద్, GHMC
NIQ No.01/EE/CIR-13/KZ/GHMC/2022-23 తేది: 20.12.2022
వ.నెం.(1) ఐటమ్ వివరణ (CC TV కెమెరాల సరఫరా మరియు స్థాపన, యూనిట్: (1) 4ch nvr దహువా, 1 నెం., (2) 6 మి.మీ. వెరిఫోకల్ కెమెరా దహువా, 1 నెం, (3) హార్డ్ డిస్క్ 4TB సీగేట్, 1 నెం., (4) Sfp పోర్టుతో 4 పోర్టు PoE స్విచ్ 1 నెం, (5) అప్లికల్ ఫైబర్ 4 కోర్ మీ.లలో 1 rmt (6) కేటగిరీ-6 D-లింక్ కేబుల్ 305 మీ., 1 నెం. (7) పవర్ కేబుల్ 2 కోర్ మీ.లలో 1 rmt (8) Sfp మాడ్యూల్, 1 నెం. (4) జంక్షన్ బాక్సు, 1నెం, (10) 2u ర్యాక్, 1 నెం. (11) Rj-45 జాక్‌లు 1 బాక్సు D-లింక్, 1 నెం, (12) MCB 6A 1 నెం, (13) స్విచ్ 1 నెం, (14) 32" మానిటర్ 1 నెం, (15) Coff సిమ్ కార్డు రౌటర్ 1 నెం, (16) 1 సంవత్సర రీఛార్జ్‌తో సిమ్ 1 నెం, (17) స్థాపన మరియు పని చేయించుట 1 జాబ్ (18) స్విచింగ్/కోర్ 1 నెం, ప్రారంభ తేది: 21.12.2022న ఉ.11.30 గం.లు, చివరి తేది: 24.12.2022న ఉ.11.30 గం.లు. ఐటమ్‌ల సవివరములు మరియు సీల్డు కొటేషన్ కవర్‌లు దిగువ చిరునామా యందు చేయవలెను. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-13, కార్వాన్ (KZ) GHMC, వద్ద ప్రవేశంలో కుడివైపు భవనం, మొదటి అంతస్తు, ఖైరతాబాద్, ఫోన్ నెం.9154960552.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-13 (KZ), GHMC
DIPR.No.10431-PP/CL/Advt/1/2022-23, తేది: 21.12.2022

PUBLIC NOTICE
General public are hereby informed that my client **Smt. B. Gangamma alias Bandaru Gangavathi, W/o. Late B. Narayanaswamy,** aged About 76 Years, Occ: Housewife, Presently residing at Ananthapur, AP. Is the absolute Owner and Possessor of the House bearing no. 12-11-1501 on Plot No.53/A, in Survey No.168, admeasuring 150 Sq.Yards, Situated at Bhoudha Nagar, Warashiguda, Secunderabad. T.S. Bounded by North: House No.12-11-1502, South: House on Plot No.54, East: Neighbor's house, West: Passage and wide 30" Road. Which is acquired by her by virtue of WILL executed by her husband Late B.Narayana Swamy. My Client had 2 sons namely B. N. Ravi Kumar, B. N Ramesh Kumar and daughter P. Sridevi, W/o. Ravindranath out of her 2 sons her youngest son B.N. Ramesh Kumar died on 3.7.2007 leaving behind him one Daughter and son B. Sai Kiran Kumar. That my client is intending to sell away the said property wants to distribute the sale proceeds into 4 equal shares.In this process my client is negotiating with intending purchasers and after finalization of the sale transaction she would like to keep one share with herself and out of remaining 3 shares 2 shares will be given to Daughter Sridevi, elder son namely B N Ravikumar and 3rd share will be kept in the names of Son and daughter of B N Ramesh Kumar in a nationalized bank enabling them to withdraw, enjoy their respective share of sale proceeds. If any person/s having any claim, objection with regard to the sale transaction in respect of the above said property belonging to my client they shall approach the under signed with all relevant documents in support of their claim within 7 days from the date of publication of this notice. Objections received thereafter will not be entertained under any circumstances and my client will complete the aforesaid transactions.
Sd/- K.V KONDAL RAO
Advocate
2nd Floor, Sudharshan Enclave, Alkapuri Colony, Main Road, S.R.K Puram, Hyd - 35. T.S.
Cell: 8374232138

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
C.M.A.No.255 OF 2022
BETWEEN:
SRI V.PAVAN KUMAR & OTHERS ...PETITIONERS/APPELLANTS
AND
M/S SENTHAN PROPERTIES & OTHERS ...RESPONDENTS/RESPONDENTS
TO
1. M/S SENTHAN PROPERTIES, represented by its Proprietor S. Panakala Rao son of S.Rama Rao, aged 39 years, occupation Business, resident of Plot No.60, Flat No.102, Vision Ultima, Jayabheri Enclave, Gachibowli, Hyderabad, Telangana State, (Respondent No. I)
2. M. RAGHAVENDER son of Sri

ఖమ్మం సభకు వెళుతున్న బాబుకు ఘన స్వాగతం

చంద్రబాబునాయుడుకు స్వాగతం పలుకుతున్న వెంకటగాంధీ

వనస్థలిపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ఖమ్మంలో జరుగనున్న టిడిపి సభకు నగరంనుండి బయలుదేరిన చంద్రబాబునాయుడకు వనస్థలిపురంలోని పనామాచౌరస్తా వద్ద మల్కాజ్‌గిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎలమంచిలి వెంకటగాంధీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం వెంకటగాంధీ పనామా చౌరస్తావద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు చంద్రబాబుకు అభివాదం చేసారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ల టిడిపి అధ్యక్షులు చంద్రశేఖర్, గద్దె విజయ్‌నేత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేష్‌నాయుడు, పంగ గౌతమ్, సునీల్‌గౌడ్, ప్రసాద్, గిరి, మురళీధర్‌రెడ్డి, ప్రసాదరావు, సహదేవుడు, పుణ్యకోటి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఎల్.రమణ, పున్న గణేష్

ఎల్.బి.నగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : పద్మశాలి సంఘం ఎల్బినగర్ సర్కిల్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను కుల బాంధవులకు అందించడం మంచి సంప్రదాయమన్నారు. దీంతో కుల బాంధవులంతా సంఘటితం అవుతారని పేర్కొన్నారు. సంఘం అధ్యక్షులు పున్న గణేష్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలం నుండి ప్రతి సంవత్సరం క్యాలెండర్ ను తయారు చేయించి అందరికీ అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి దసరా మేళా ఛైర్మన్ బూరుగు తులసీదాస్, గౌరవ అధ్యక్షులు వేముల రాము నేత, గౌరవ సలహాదారు రాపోలు సుధాకర్, మచ్చ సుధాకర్, గుర్రం శ్రావణ్, కౌకుంట్ల రవితేజ, జెల్ల సూర్య కాంత్, చింతా శ్రీనివాస్, గడ్డం లక్ష్మీ నారాయణ, మిరియాల సుదర్శన్ , జెల్ల జగన్నాథం, చెరిపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ కేకును కట్ చేస్తున్న రాంరెడ్డి తదితరులు

హయత్‌నగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ 5వ వార్డులో క్రీస్తు ప్రార్థన మందిరంలో మంగళవారం రాత్రి మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి కేకును కట్ చేశారు. కార్యక్రమంలో ఫాస్టర్ హేమ రవికుమార్, నాయకులు బొర్రా సురేష్, జగన్, సౌండ్ శ్రీను, సాంబశివ గౌడ్, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న లచ్చిరెడ్డి

వనస్థలిపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్‌లోని లూథరన్ చర్చిలో ప్రభుత్వం నుండి వచ్చిన క్రిస్మస్ కానులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివైఎస్ ఫౌండర్ న్యూటన్, క్లియోపస్, రెవరండ్ పిన్ని, సుధాకర్, దినేష్, ఇజ్రాయిల్, ప్రసాద్, శేఖర్, రవి, అవినాష్, నాయకులు బొమ్మ రఘురాంనేత, శరత్‌కుమార్, ముదుపు సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మూసారాంబాగ్ డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని ఎస్‌బిహెచ్ కాలనీలో శానిటైజేషన్ సిబ్బంది పని తీరును పరిశీలించారు. అదే విధంగా పారిశుద్ధ్య నిర్వహణ గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త పేరుకుపోకుండా అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ముజీబ్, శ్రీనివాస్, నాయకులు చందు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ118పై ఎలాంటి ఆందోళన అవసరం లేదు: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : జీఓ నెంబరు118 విషయంలో ప్రజలు ఎలాంటిఆందొళన చెందాల్సిన అవసరం లేదని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఓపెన్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ విషయంలో వివిధ కాలనీవాసులు పలుఅనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నియోజకవర్గ పరిధిలోని రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కారం చేస్తున్నట్టు జీఓ 118 తప్పనిసరిగా అమలవుతుందన్నారు. విదేశాల్లో ఉన్న వారు అఫిడవిట్‌తో వారి ఇంట్లో ఉన్న కుటుంబసబ్యుల మీద రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. 60 శాతం మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, కొంతమందికి అవగాహన లేక పోవడంతో మీ సేవ నందు దరఖాస్తు చేసుకోలేదని, అపోహ చెందకుండా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అతి త్వరలో అలైన్మెంట్ జీఓ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, చిరంజీవి, అనంతుల రాజా రెడ్డి,నల్ల రఘుమరెడ్డి, వివిధ కాలనీల నుంచి దాదాపు 300 మంది కాలనీవాసులు హాజరయ్యారు.

పెండింగ్ ఫీజు బకాయిలను మంజూరు చేయాలి : పిడిఎస్‌యు

ర్యాలీ నిర్వహిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

మలక్‌పేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు మంద నవీన్, నాగరాజులు డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు ఈస్ట్ జోన్ ఆధ్వర్యంలో దిల్‌సుక్‌నగర్‌లో నాయకులు, కార్యకర్తలతో ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న 3100 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అధ్యక్షుడు సైదులు, కోశాదికారి శివప్రసాద్, నాయకులు రాజేష్, రమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి పూర్వ వైభవం ఖాయం : నీరుకొండ సతీష్ బాబు

బహిరంగ సభకు బయలుదేరిన దృశ్యం

కుషాయిగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్‌బాబు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి ఖమ్మంలో జరిగిన పార్టీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం క్యాడర్ పటిష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, హరి, వాసు, తిరుపతిరావు, కాట్రాజు, రాజు నాయక్, రవి నాయక్, సురేష్, పండిత్ రావ్, భాస్కర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో క్రిస్మస్ కానుకలు పంపిణీ : ఎమ్మెల్యే బేతి

రామంతాపూర్, డిసెంబరు 21 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్ కమ్యూనిటిహాల్‌లో బుధవారం క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సముచిత గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో క్రైస్తవులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. క్రైస్తవులకు ప్రత్యేకంగా స్థలం కేటాయించి రూ.పది కోట్లు నిధులు విడుదల చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురికి క్రిస్మస్ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ ప్రకాష్, ప్రవీణ్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఎఐటియుసి జాతీయ సమితి సభ్యులుగా యాదయ్య

తుర్కయంజాల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ఏఐటియుసి 42వ జాతీయ మహాసభలు కేరళ (అలపూజలో) డిసెంబర్ 16 నుండి 20వ తేదీ వరకు జరిగాయి. చివరి రోజున ఏఐటీయూసీ జాతీయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్యను మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు జాతీయ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం యాదయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామన్నారు. కార్మికుల కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వలన కార్మిక హక్కులు కూచించుకుపోయాయన్నారు. లేబర్ కోడ్‌ల అమలు వలన పని గంటలు పెరగటమే కాకుండా కార్మికులకు పని భారం పెరిగిందన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ లాంటి చట్టాలను యాజమాన్యాలు అమలు చేయడంలేదని అన్నారు.

అన్ని మతాల మనోభావాలను గౌరవించేది బిఆర్ఎస్ ప్రభుత్వం

క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతి, పన్నాల

నాచారం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: అన్ని మతాల మనోభావాలను టీఆర్ఎస్ ప్రభుత్వం గౌరవిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్‌లోని సూర్యనగర్‌లోగల బెయేర్షెబా నాగ్ చర్చిలో ప్రభుత్వం అందజేసే క్రిస్మస్ కానుకలను పాస్టర్లు, క్రైస్తవులకు బేతి సుభాష్‌రెడ్డి, కార్పోరేటర్ దేవేందర్‌రెడ్డి అందజేశారు. ప్రతి పండుగను అధికారికంగా సీఎం కేసిఆర్ నిర్వహిస్తుదన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిపిడబ్ల్యూఏ పాస్టర్లు ప్లేయర్ వెల్ఫేర్ అసోయిషేషన్ ప్రతినిధులు తిమోతి, సురేష్‌పాల్, శ్యాముల్, రంగారావు, పల్లా కిరణ్ కుమార్ రెడ్డి, వాసుదేవ్ గౌడ్,పిఆర్ ప్రవీణ్, అల్లాడి కృష్ణ, సిహెచ్. మల్లేష్, పల్లె రవికుమార్ యాదవ్, శ్రవణ్, రఘువరన్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో టిడిపి అధినేత చంద్రబాబుకు ఘన స్వాగతం

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న నేతలు, కార్యకర్తలు

ఉప్పల్, డిసెంబరు 21 ప్రభాతవార్త : ఖమ్మం పర్యటనకు వెళుతున్న టిడిపి అధినేత చంద్రబాబుకు ఉప్పల్‌లో పలువురు టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. టిడిపి మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికారు. టిడిపి అధినేత చంద్రబాబుతోపాటు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్‌కుమార్‌గౌడ్‌లు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో టిడిపికి పూర్వవైభవం ఖాయమన్నారు. టిడిపి హయాంలోనే నగరంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ అధ్యక్షులు తిక్క ప్రకాష్, పబ్బతి శేఖర్‌రెడ్డి, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కొండ్రన్‌పల్లి గిరిబాబు, డా.అశోక్, బండారు భిక్షపతి, వి.యాదగిరి, మాచర్ల ప్రభతి, విజయ, లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: జిన్నారం విఠల్‌రెడ్డి

వైద్య శిబిరంలో పాల్గొన్న విట్టల్ రెడ్డి, విజయరంగ

ఎల్.బి.నగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాలను పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తపేట, డాక్టర్ ప్రియదర్శిని హోమీయో కేర్ క్లినిక్ ఆధ్వర్యములో ఎంఎన్‌జె కాన్సర్ హాస్పిటల్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సహకారముతో చైతన్యపురిలో కాన్సర్‌స్క్రీనింగ్ సెంటర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హెల్త్ క్యాంప్ ఛైర్మన్ డాక్టర్ బి.విజయరంగా, లయన్స్ క్లబ్ జిల్లా సెక్రటరీలు రేణుక రెడ్డి, రమాదేవిరెడ్డి, నాగరాజు మల్యాల, కందుకూరి శ్రీనివాస్, అనురాధ, జ్యోతి, సంపత్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ఎల్.బి.నగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు డిసిసి మాజీ అధ్యక్షుడు లింగాల భిక్షపతిగౌడ్ నివాసంలో లింగాల అంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధిచైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తాను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ లింగాల నాగేశ్వర్ రావు, కొత్తపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ధీరజ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ధీరజ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కేంద్ర ప్రబుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ధీరజ్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌లు పేర్కొన్నారు. ఆర్.కె.పురం డివిజన్ బిజెపి మహిళా మోర్చా కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రబుత్వం మహిళలను పూర్తిగా విస్మరిస్తోందన్నారు. కేంద్ర ప్రబుత్వం అందిస్తున్న పథకాల గురుంచి ముమ్మర ప్రచారం చేపట్టాలని మహిళలకు సూచించారు. వివరించారు. కార్యక్రమంలో ఆర్‌కెపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, నూకల పద్మరెడ్డి, పద్మ, డివిజన్ అధ్యక్షులు రాములు యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కుసుమ, ప్రధాన కార్యదర్శులు షాకిరా, మినా, కరుణ, అనంతలక్ష్మి, మనోరమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమర్జీత్‌సింగ్‌కు ఉరిశిక్ష వేయాలి

సమర్జీత్‌సింగ్‌కు ఉరిశిక్ష వేయాలని ధర్నా చేస్తున్న దృశ్యం

తుర్కయంజాల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : భూ తగాదాల నేపథ్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడకు చెందిన బోనగిరి జార్జిని అత్యంత కిరాతకంగా హతమార్చిన సమర్జీత్‌సింగ్‌కు ఉరిశిక్ష వేయాలని కుటుంబ సబ్యులు డిమాండ్ చేశారు. బుధవారం సాగర్ రహదారిపై కమ్మగూడ గ్రామ ప్రజలతో కలిసి జార్జి కుటుంబ సబ్యులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్ మాట్లాడుతూ జార్జి కుటుంబ సబ్యులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. భూ తగాదాలుంటే కోర్టుల్లో పరిష్కరించుకోవాలని, హత్యలే చేయడం దారుణమన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. 30 గుంటల భూమి విషయంలో కొన్నాళ్లుగా ఇరు కుటుంబాల మధ్య వివాదం నడుస్తోందని, కోర్టు తీర్పు జార్జికి అనుకూలంగా వచ్చిందని, దీన్ని జీర్ణించుకోలేక హత్య చేయడం, కుటుంబ సబ్యులనూ చంపుతామని బెదిరించడం సరికాదన్నారు. సమర్జీత్‌సింగ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, మరో కుంటుంబానికి ఇలాంటి అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. వనస్థలిపురం సీఐ కోలా సత్యనారాయణ మాట్లాడుతూ తమ పరిధి మేరకు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. నిందితుడిపై హత్య, ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జార్జి కుటుంబ సబ్యులు, కమ్మగూడ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనార్టీల అభ్యున్నతికి కృషి : రాగిడి లక్ష్మారెడ్డి

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, డిసెంబరు 21 ప్రభాతవార్త : క్రిస్టియన్ మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్‌నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు న్యూలైఫ్ బాఫిస్ట్ చర్చి రామంతాపూర్‌లో వ్యవస్థాపక అధ్యక్షుడు రెవ. పాస్టర్ బొంత సామ్యుల్, సజన్‌కుమార్ ఆహ్వానం మేరకు మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యూలైఫ్ బాపిస్ట్ చర్చి సభ్యులు గుండం మధు, శేఖర్, కాంగ్రెస్ పార్టీ నేతలు గణేష్‌నాయక్, వంజరి సంతోష్, నరేష్, కిషన్‌నాయక్, రమేష్, సాయిబాబా, శ్రవణ్, బొల్లు వెంకట్, పవన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేస్తేనే బిజెపి గెలుపు

బూత్ కమిటీ అధ్యక్షులతో వెంకట్‌రెడ్డి, మహేష్ ముదిరాజ్

సరూర్‌నగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంనుండి బిజెపి గెలవాలంటే బూత్ స్థాయి నుండే పార్టీని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని బడంగ్‌పేట్‌మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పార్టీ శక్తి కేంద్ర ఇంఛార్జి మంత్రి మహేష్ ముదిరాజ్ అన్నారు. నియోజకవర్గ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ సమావేశం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 19వడివిజన్ గాయత్రీ హిల్స్‌లో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బూత్ కమిటీలు పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కష్టించి పని చేస్తేనే బిజెపి గెలుపు సాధ్యం అవుతుందన్నారు. అనంతరం బూత్ కమిటీ నియామకాల సందర్భంగా 282 బూత్‌అధ్యక్షునిగా కొండ శ్రవణ్‌కుమార్‌యాదవ్,283 బూత్ అధ్యక్షునిగా పబ్బం శ్రీకాంత్‌గౌడ్, 284 బూత్ అధ్యక్షునిగా గట్టు నవీన్‌కుమార్, 285బూత్ అధ్యక్షునిగా తాళ్ళ పవన్ కుమార్ ఎన్నికయ్యారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నాయకులు ధర్నా

ధర్నా చేస్తున్న సిపిఐ నేత దామోదర్‌రెడ్డి, తదితరులు

ఉప్పల్, డిసెంబరు 21 ప్రభాతవార్త : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిపిఐ ఉప్పల్ మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్‌తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ధరలను కట్టడి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు.అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలని, గ్యాస్ సబ్సిడీ కొనసాగించాలని సూచించారు. ఉప్పల్ మండల సిపిఐ కార్యదర్శి పి.రామనారాయణ మాట్లాడుతూ దళితబంధు కేవలం ప్రజాప్రతినిధుల అమోదంతో జారీ చేయడం అప్రజాస్వామికమని, ప్రజల నుంచి సేకరించిన పన్నులతో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాని స్పష్టం చేశారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎం.నరసింహా, బొడ్డుపల్లి కృష్ణ, సుగుణ, ఉష, భిక్షపతి, నేతలు శివయ్య, నర్సింగ్‌రావు, పద్మ, సరస్వతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : మంత్రి ఈశ్వర్

భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఈశ్వర్

మలక్‌పేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ బాప్టిస్టు చర్చిలో జరిగిన నూతన చర్చి నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. దేశంలో తెలంగాణ మోడల్ రాష్ట్రంగా నమోదు అయ్యిందన్నారు. సిఎం కెసిఆర్ అన్ని వర్గాలకు ఆత్మ గౌరవ భవనాలను ఏర్పాటు చేసారన్నారు. క్రిస్టియన్ భవన్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారని రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్లకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే బలాల, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ క్రిస్టియన్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్